14

# సంఘ సమావేశములలో అవసరమైన క్రమము

## (1 కొరింథీయులకు 14:1-40)

1 కొరింథీయులకు 12-14 అధ్యాయాల్లో పౌలు ఆత్మ వరములు - పరిశుద్ధాత్మ మూలముగా అనుగ్రహింపబడు వరముల - గూర్చి చర్చించాడు. ఆయన వాటి ఉపయోగము మరియు దుర్వినియోగము గూర్చి వ్యాఖ్యానించాడు.

12వ అధ్యాయంలో సంఘమనెడు శరీరములోని వెర్వేరు అవయవములనెడు సభ్యులు వెవ్వేరు ఆత్మ పరములు కలిగియుండిరనియు ఏ ఒక్కటి కూడ మరొక దాని కంటె ఎక్కువ ముఖ్యమైనది కాదనియు అనగా అన్నీ ముఖ్యమైనవే అనియు ఆయన చెబుతూ వచ్చాడు. వరములన్నియును (... ఎక్కువ శ్రేష్ఠమైనవనియు ... సామాన్యమైనవనియు అగుపించినవన్నియును) శరీరము, అనగా సంఘము సక్రమంగా పనిచేయుటకు సరిసమానంగా అవసరమైనవే. 13వ అధ్యాయంలో అపొస్తలుడు ఒక "సర్వోన్నతమైన మార్గమును" - ప్రేమ మార్గమును వర్ణించాడు. ఆత్మ వరముల కంటె ప్రేమ ఎక్కువ ముఖ్యమైనదనియు ఆత్మ వరములను ఆర్జించుట కంటె వారు ఒకరి నొకరు ప్రేమించుట గూర్చి ఎక్కువ తాపత్రయపడుచున్నవారై యుండవలెననియు కొరింథీయులకు నేర్పించుటకు ఆయన ప్రయత్నించుచుండెను.

ఈ అత్మ వరములలో - మరి ముఖ్యంగా భాషల్లో మాట్లాడుటకును ప్రవచించుటకును సంబంధించిన వరము - సంఘ సమావేశాల్లో ఎలా ఉపయోగింపబడవలెనో 14వ అధ్యాయం కనుపర్చుచున్నది. 23వ వచనంలో, "కాబట్టి సంఘమంతయు ఏకముగా కూడి ..." అనియు, 26వ వచనంలో, "మీరు కూడి వచ్చునప్పుడు" అనంటూ కూడివచ్చు సమయముల గూర్చియు పౌలు చెప్పుచున్నాడు.

కాబట్టి, 12వ అధ్యాయం క్రీస్తు శరీరములో, అనగా సంఘములో ఆత్మ వరములు వహించు పాత్ర గూర్చినదైయున్నదనియు; 13వ అధ్యాయం ఆత్మ వరముల రెండవ శ్రేణికి చెందిన స్థానము గూర్చినదైయున్నదనియు, 14వ ఆధ్యాయం సంఘము సమావేశములుగా కూడుకొనినప్పుడు ఆత్మ వరములను ఉపయోగించుట గూర్చినదై యున్నదనియు మనము చెప్పవచ్చును. బహుశ - ప్రేమ ఒక "సర్వోత్తమమైన మార్గము" అని చెప్పుచు పౌలు తన దృష్టిని దానిపైనే కేంద్రీకరించుచున్నప్పటికిని ఆత్మ వరములను ప్రేమతో పోల్చుకుంటే అవి అతి తక్కువ విలువైనవనియు అవి గతించిపోవునవే అనియు వివరించుచున్నప్పటికిని - ఆయన ఆత్మ వరములను ఉపయోగించుట నిషేధించలేదు, కానీ ప్రోత్సాహించాడని మనము గమనించుట మంచిది (14:1, 12, 39-40 చూడుము). ఏదిఏమైనా, ప్రతి యొక్క వరము సరైన విధముగా ఉపయోగింపబడవలసినదై యున్నదనునది, ఆయన ఈ సహోదరుల కిచ్చుచున్న చక్కని సందేశమై యుండినది.

**వరములను అర్థంచేసికొనవలసిన అవసరమున్నది (14:1-19)**

సమావేశముల సందర్భములో మాటలాడబడు భాషలు వినువారికి అర్థమైనప్పుడు మాత్రమే భాషలు మాటలాడు వరము ఉపయోగింపబడవలెనని పౌలు మొదట చెప్పాడు. *అర్థం చేసికొనుట ఆధ్యాత్మిక క్షేమాభివృద్ధికి అత్యావశ్యమై యున్నది.* సారాంశముగా, పౌలు ఈ క్రింది విషయములను తెలియజెప్పాడు:

1. ప్రవచనమును గ్రహించవచ్చును గనుక, భాషల్లో మాటలాడుట కంటే అదొక ఉత్తమమైన వరమై యుండినది (14:1-5). అర్థ వివరణ లేనప్పుడు అవి వ్యర్థమైనవని అనిపించిన భాషలు, భాషలు మాటలాడువారికి ప్రయోజనకరమైనవే కావచ్చు; కానీ అర్థ వివరణ లేనప్పుడు అవి వినువారికి అర్థరహితమైనవై యుండినవి. అయితే ప్రవచనము దానిని వినువారికి ఎల్లప్పుడు మేలు చేసినది.[1]

2. ప్రవచన వరము లేక బోధించు వరము వంటి ఇతర వరములతో పాటు, భాషల్లో మాటలాడు వరముంటేనే తప్ప వినువారి దృష్టిలో మాటలాడబడిన భాషలకు విలువ లేకుండినది. "సహోదరులారా, ఆలోచించుడి; భాషలతో మాటలాడుచు నేను మీ యొద్దకు వచ్చి సత్యమును బయలుపరచవలెననియైనను జ్ఞానోపదేశము చేయవలెననియైనను ప్రవచింపవలెననియైనను బోధింపవలెననియైనను మీతో మాటలాడకపోయిన యెడల, మీకు ప్రయోజనమేమి?" అని పౌలు అడుగుచున్నాడు (14:6).

3. ఒక పిల్లనగ్రోవి, వీణె నాదమిచ్చునప్పుడు, లేక బూర ఊదబడినప్పుడు చేయు శబ్దములతో నిదర్శనాత్మకముగా ఉదహరించి చెప్పబడినట్లు, భాషలు మాటలాడబడినప్పుడు మాటలాడబడుచున్న దానిని అవగాహన చేసికొనుట అత్యంత ప్రాముఖ్యమైన అంశమై యుండినది (14:7-9). ఆధ్యాత్మిక సత్యములను అబ్బజేయకపోయినట్లయితే, భాషల్లో మాట లాడుట వలన దానికి విలువేమీలేదు.

4. ఒకరు మాటలాడు భాష వినువారికి అది విదేశీయమైనదై యుండిన యెడల, అతడు మాటలాడునది నిరర్థకమే. భాషల్లో మాటలాడు ప్రతి ఒక్కరు సంఘానికి క్షేమాభివృద్ధి కలుగజేయవలెను (14:10-12).

5. సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేయునట్లు, ఒక అన్య భాషలో మాటలాడినవాడు అర్థ వివరణ చెప్పగల వరము కొరకు ప్రార్థించవలెను. అప్పుడతడు తాను మాటలాడిన మాటల అర్థ వివరణను చెప్పగలడు, తత్ఫలితంగా సంఘము క్షేమాభివృద్ధి నొందును. పౌలు ఈ ఆదేశమును ఇచ్చుచూ దానిని ఇలా వివరించాడు: "భాషతో మాటలాడువాడు అర్థము చెప్పు శక్తి కలుగుటకై ప్రార్థన చేయవలెను. నేను భాషతో ప్రార్థన చేసినయెడల, నా ఆత్మ ప్రార్థన చేయును, గాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు" (14:13, 14).

6. ఈ సహోదరుల ఆత్మలు మాత్రమే కాదు, కానీ వారి మనస్సులు సహితము ఆరాధించుటలో నిమగ్నమై యుండవలసిన అవసరముండినది. ఆరాధన సమయంలో జరుగుచుండినదంతా అర్థము కావలసినదై యుండినది. దీనిని పౌలు ఈ విధంగా క్రోడీ కరించుచున్నాడు: "కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును" (14:15).

7. అర్థ వివరణ లేకుండా భాషల్లో మాటలాడుట వలన వచ్చు పరిణామమేమనగా మాటలాడబడుచున్నదేమిటో ఇతరులకు తెలియదు సరికదా చేయబడు ప్రార్థనలకు "ఆమేన్" అని వినువారు చెప్పలేరు (14:16, 17).

8. అర్థం చేసికొనవలసిన అవసరమున్నందున, ఒకడు తనంతట తానే భాషల్లో మాట లాడగలిగినను, సమావేశంగా కూడుకొన్నప్పుడు మాత్రం మాటలాడబడునది ఇతరులకు అర్థమయ్యేలా మాటలాడుట మంచిదని పౌలు మరలా కోరుచున్నాడు. "నేను మీ యందరికంటె ఎక్కువగా భాషలతో మాటలాడుచున్నాను; అందుకు దేవుని స్తుతించెదను. అయినను సంఘములో భాషతో పదివేల మాటలు పలుకుటకంటె, ఇతరులకు బోధపడునట్లు నా మనస్సుతో అయిదు మాటలు పలుకుట మేలు" అని చెప్పుచూ తన తుది అభిప్రాయాన్ని వెలిబుచ్చుచున్నాడు (14:18, 19).

**అరాధనా క్రమము అవసరమై యున్నది (14:20-40)**

అందరూ అర్థంచేసికొనవలెనని ఏర్పడిన అవసరము వలన ఇందునుగూర్చి పౌలు ఇంకా ఎక్కువ నిర్దిష్టమైన ఆదేశములను ఇవ్వవలసి వచ్చినది. గనుక ఆరాధనలో అవసరమై యుండిన క్రమము యొక్క ప్రాముఖ్యత గూర్చి పౌలు అటుతరువాత అభిలాషించాడు.

అటుతరువాత జరుగనైయున్న దానికి హేతువును తెలియజెప్పుచూ, పౌలు 14:20-40లో గల వాక్యభాగమును మొదలు పెట్టాడు. కొరింథీయులు, పరిపూర్ణులైన క్రైస్తవులై యుండుటకు, (14:20). భాషలు అవిశ్వాసుల నిమిత్తము ఉపయోగింపబడుటకును, ప్రవచనము విశ్వాసులకు ప్రయోజనకరమైనదై యుండుటకు ఉద్దేశింపబడినదనియు గ్రహించాల్సి యుండినది (14:21, 22). అర్థ వివరణ లేదా నియంత్రణ లేకుండా భాషలు సమావేశములో ఉపయోగింపబడినట్లయితే, తత్ఫలితం అస్తవ్యస్తమైనదై యుంటుంది. ఇటువంటి ప్రదర్శనము అవిశ్వాసులలో ఎటువంటి ప్రభావమునైనను కలుగజేయదు. ఏదిఏమైనా, సమావేశములో వినియోగింపబడు ప్రవచనము అవిశ్వాసుల హృదయాలను ప్రభావితము చేయును (14:23-25).

ఒక ప్రక్క ఆధ్యాత్మిక ఎదుగుదలను ప్రోత్సాహిస్తూ మరొక ప్రక్క గందరగోళము నుండి తప్పించుకోవల్సిన అవసరాన్ని ఆధారం చేసికొని, పౌలు కొన్ని నిర్దిష్టమైన నియమములను ఏర్పాటుచేసాడు (14:26-36). సంఘ సమావేశములు సక్రమముగా నిర్వహింపబడునట్లు, సహోదరులు ఈ క్రింది ఆదేశములను అనుసరించవలెను: (1) అందరు కూడుకొన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు కంటే ఎక్కువ మంది భాషల్లో మాటలాడకూడదు, మరియు వారు మాట లాడునప్పుడు వారి మాటల అర్థమును చెప్పగలవారు కూడికలో ఎవరైనా ఉన్నట్లయితేనే వారు భాషల్లో మాటలాడవలెను (14:26-28). (2) ఇద్దరు లేక ముగ్గురు ప్రవక్తలు ప్రవచింపవచ్చును; మరొక ప్రవక్త మాటలాడుచుండగా ఒక ప్రవక్తకు ఏదైన ఒక ప్రత్యక్షత ఇవ్వబడినట్లయితే, మాటలాడు వాడు మౌనంగా ఉంటూ ప్రవచించువాడు వాని ప్రత్యక్షతను ప్రకటించునట్లు అనుమతించవలెను. ప్రవక్తలు మాటలాడగోరినట్లయితే ఒకరి తరువాత మరొకరు మాటాలాడాలే గాని అందరూ ఒకేసారి మాటలాడకూడదు (14:29-33). (3) స్త్రీలు మాత్రం సంఘంలో మౌనముగా ఉండవలెను (14:34-36).

ఆయన వారికి ఈ నియమములను ఇచ్చుటకు ఆయనకు అధికారపూర్వక హక్కు

ఉన్నదని నొక్కి చెప్పుచూ పౌలు తన ప్రసంగాన్ని ముగించాడు (14:37, 38). మరలా, అద్భుతకరమైన వరములు ఏ మాత్రం విలువలేనివి కావని ఆయన చెప్పుటలేదని సూచించాడు. అందుకు భిన్నంగా, "కాబట్టి, నా సహోదరులారా, ప్రవచించుట ఆసక్తితో అపేక్షించుడి. భాషలతో మాటలాడుట ఆటంకపరచకుడి" అని ఆయన రచించాడు (14:39). కొరింథీ సహోదరులు ఈ వరములను అపేక్షించవలసినదే, కానీ వారు వాటిని ఒక సరైన దృష్టికోణంలో నిర్వహించాలని ఆయన ఆశించాడు.

చివరగా, కొరింథీ సహోదరులు వారి ఆరాధనలను నిర్వహించుటకు వారికి ఒక నిర్దేశనము నివ్వవలెనని ఆయన ఒక సూత్రమును సూచించాడు: "గాని, సమస్తమును మర్యాదగాను క్రమముగాను జరుగనియ్యుడి" (14:40).

1 కొరింథీయులకు 12-14 అధ్యాయాల్లో చర్చింపబడిన అద్భుతకరమైన వరములు మనకు అందుబాటులో లేవు. కాబట్టి, పౌలు 14వ అధ్యాయంలో చెప్పుచున్నది ఎక్కువ శాతం మనకు ప్రత్యక్షంగా వర్తించదు. ఏదిఏమైనా, ఇక్కడ ఇవ్వబడిన ఆయన బోధ, మనకు పరోక్షంగా వర్తిస్తుంది. కొరింథీయులు వారి ఆరాధనలను క్రమము చొప్పున నిర్వహించుకొనునట్లు వారికి న్యాయసమ్మతమైన సూత్రాలుగా ఉపకరించిన అవే సూత్రాలు మన సంఘాల్లో కూడ అమలుచేయబడవలెను. కాబట్టి సంఘ సమావేశములను సక్రమంగా నిర్వహించుకొనునట్లు అవసరపడు సూత్రాల కొరకు మనము ఈ అధ్యాయాన్ని గమనించుట సహేతుకమే.

## నేటి సంఘము: సంఘ సమావేశములో దేవుని సంతోషపర్చుట

### క్రమముగా సమావేశమగుట అవసరమైయున్నది

సమావేశముల గూర్చిన వాస్తవమును ఈ అధ్యాయం ధ్రువపర్చుచున్నది; సంఘము, స్పష్టంగా ఒక క్రమ ప్రకారమైన విధానములో కూడుకొనుచుండినదని సూచించుచున్నది. వాస్తవమునకు, "సంఘము" అను పదమునకు "సభ/సమావేశము" అని అర్థము.[2]

సమావేశముల గూర్చిన సమాచారము ఈ అధ్యాయంలో తరుచుగా ఉల్లేఖింపబడుచున్నట్లు మనము చూడగలము:

- 19వ వచనంలో, "సంఘములో [సమావేశములో] ... నా మనస్సుతో అయిదు మాటలు పలుకవలెనని కోరుచున్నాను" అని పౌలు చెప్పుచున్నాడు.
- 23వ వచనంలో, "సంఘమంతయు [సభ అంతయు] ఏకముగా కూడి ..." అని చెప్పుచున్నాడు.
- 26వ వచనంలో, "మీరు కూడి వచ్చునప్పుడు" అనంటూ ఆయన ఒక సందర్భము గూర్చి మాటలాడుచున్నాడని ప్రత్యేకించి చెప్పాడు.
- 28వ వచనంలో, కొన్ని పరిస్తితుల్లో, భాషల్లో మాటలాడువాడు "సంఘములో" [సభలో] మౌనంగా ఉండాలని ఆయన ఆజ్ఞాపించుచున్నాడు.
- 34వ వచనంలో, "సంఘములలో" [సభలలో] స్త్రీలు మౌనంగా ఉండాలని చెప్పుచున్నాడు.

- 35వ వచనంలో, "సంఘములో" [సమావేశములో] స్త్రీ మాటలాడుట అవమానమని పై మాటలకు చేర్చుచున్నాడు.

సంఘము క్రమముగా కూడుకొనుచుండినదని చెప్పుటకు గల ఇతర ఉల్లేఖనములను లేఖనములలోను (ఉదాహరణకు అపొస్తలుల కార్యములు 20:7; 1 కొరింథీయులకు 16:2 చూడుము), చారిత్రాత్మక మూలాధారములలోను చూడవచ్చును. సహజంగానే, ఆనాటి యూదులు మరియు అన్యమతస్థులు కూడుకొనలేదు, గనుక మొదటి శతాబ్దము నాటి సంఘము సహితము ఆరాధించుటకు కూడుకొనకుండినట్లయితే అది వింతగా ఉంటుంది.

కాబట్టి, సంఘము కూడుకొనుచుండినదని మనకు తెలియుచున్నది. ఈ వాస్తవము ఈ నాడు మనకేమని అర్థమగుచున్నది? మొదటిగా, ఈనాటి ప్రభువు సంఘము సహితము కూడుకొనవలసినదే అని అది సూచించుచున్నది. మనము క్రమముగా కూడుకొనుచుండవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. సంఘము కూడుకొనినప్పుడు, సభ్యులందరును ఇట్టి సమావేశములకు హాజరగునట్లు చూచుకొనుటకు వారు తగు శ్రద్ధ వహించవలెనని కూడ అది అర్థమిచ్చుచున్నది (హెబ్రీయులకు 10:25). సంఘము సమావేశమైన ప్రతిసారి, మనమందరమును అక్కడ ఉండవలసినదే. మనము స్వతంత్ర క్రైస్తవులముగా - క్రీస్తు నిర్దేశనముల ననుసరించుచు, సంఘములోని తోటి క్రైస్తవులు సహాయము లేకుండా మనంతట మనమే జీవించుటకు ప్రయత్నించు క్రైస్తవులముగా - నిలిచియుండవలెనని దేవుడు కోరుటలేదు.

**నిర్దిష్టమైన ఉద్దేశములను నెరవేర్చుట అవసరమై యున్నది**

సంఘము సమావేశమగుటలో గల సదుద్దేశము - అనగా సమావేశమగుటకు గల సహేతుకములు మరియు అవి ఏమి సాధించవలెనని తీర్మానింపబడిన సంకల్పముల - గూర్చి కూడ 14వ అధ్యాయం మనకు బోధించుచున్నది. ఈ కూడికల ఉద్దేశమును మనము బహు జాగ్రత్తగా పరిశీలించి చూడవలసి యున్నది, ఎందుచేతనంటే కూడికలు సంఘము కొరకును మరియు దేవుని ఆరాధన కొరకు మాత్రమే ఉండవలెనని కొందరు నమ్ముచున్నారు. వారు తొలి శతాబ్దము నాటి సంఘమును సంఘము యొక్క క్షేమాభివృద్ధి మరియు ఆరాధనతో ముడి పెట్టారు, కానీ వీటిలో ఏదియును సంఘమునకు వెలుపల ఉన్నవారికి సువార్తనందించుటను గురిగా పెట్టుకొనలేదు.

నిశ్చయముగా, దేవుని ఆరాధించుట ఎల్లప్పుడును ఒక ముఖ్యాంశమై యుండినది, కానీ మొదటి శతాబ్దమునాటి సంఘములు సమావేశమగుటలో అదొక్కటే ముఖ్య ఉద్దేశమై యుండలేదు. ఉదాహరణకు 1 కొరింథీయులకు 14లో పేర్కొనబడినటువంటి సమావేశములు అనేక ఉద్దేశములు కలిగియుండినవి.

*సంఘ క్షేమాభివృద్ధిని నొక్కివక్కాణించాడు.* "సమస్తమును క్షేమాభివృద్ధి కలుగుటకై జరుగనియ్యుడి" అని ఆయన చెప్పుచున్నాడు (14:26బి; 14:3, 4, 5, 12, 17, 19 చూడుము). అట్లయినప్పటికిని, సంఘ క్షేమాభివృద్ధితో పాటు, ఈ కూడికల ద్వారా ఇతర ఉద్దేశములు కూడ నెరవేరినవి.

*అవిశ్వాసులకు ఉపదేశించుట.* 23 నుండి 25వరకు గల వచనములలో, పౌలు సభ

లోనికి ప్రవేశించి సంఘంలో పొందుకొన్న అనుభవాన్నిబట్టి అనుకూలంగా గాని ప్రతికూలంగా గాని ప్రభావితంకాగల "అవిశ్వాసుల" గూర్చి మాటలాడాడు. ఇటువంటి సమావేశాలకు అవిశ్వాసులు హాజరయ్యారని ఈ వాక్యభాగము రూఢిపర్చుచున్నది. తత్ఫలితంగా, ఆ సభలు కేవలము సంఘ క్షేమాభివృద్ధి కొరకే ఉద్దేశింపబడినవి కావు. ఎందుచేతనంటే క్రైస్తవులు అవిశ్వాసులకు "క్షేమాభివృద్ధి" కలుగజేయరు కానీ వారికి "సువార్తనందిస్తారు."[3]

*ఆరాధన.* 26వ వచనంలో, సంఘ సమావేశంలో ఏమి జరుగవచ్చునోయని పౌలు వర్ణించాడు, ఇతర విషయాలతో పాటు ఆయన, "ఒకడు ఒక కీర్తన పాడవలెనని యున్నాడు" అని చెప్పుచున్నాడు. "కీర్తనలు దేవుని స్తుతించుటకు వాడబడినవి; దేవుని ఆరాధించుచుండిన సమయంలో అవి వాడబడినవి. వారు విన్నదానినిబట్టి అవిశ్వాసులు ప్రభావితమైనప్పుడు, వారు కూడ దేవుని ఆరాధించుదురని" పౌలు చెప్పాడు (14:25).

అలాగైతే, 1 కొరింథీయులకు 14వ ఆధ్యాయంలో పేర్కొనబడిన సమావేశాల్లో, దేవుడు ఆరాధించబడినాడనియు, పరిశుద్ధులు క్షేమాభివృద్ధి నొందినారనియు, అవిశ్వాసులు బోధింపబడినారనియు తెలియజేయు నిదర్శనమును మనము చూడగలము. ఈ సభలు ఒక వైవిధ్యమైన స్వభావమును కలిగియుండినవి: (1) అవి విశ్వాసులకొరకును అవిశ్వాసుల కొరకును, (2) సంఘ క్షేమాభివృద్ధి కొరకును ఇతరులకు సువార్త ప్రకటించుటకును, (3) బోధించుటకును దేవుని ఆరాధించుటకును ఉద్దేశింపబడినవి.

**నిర్దిష్టమైన నియమములను అనుసరించవలసిన అవసరమున్నది**

మనము అధ్యయనము చేయుచున్న వాక్యభాగము సభలు పాటించాల్సిన కొన్ని నియమములను కూడ మనకు బోధించుచున్నది. ఔను, ఆ రోజుల్లో నియమాలుండినవి! సంఘ సభల నిర్వహణా నియమములను దేవుడు మానవుని విచక్షణకు వదిలిపెట్టాడు, కానీ సంఘము కూడుకొనినప్పుడు ఏంచేయాలో లేక ఎలా చేయాలో ఆ వివరమంతా మన స్వంతగా నిర్ణయించేది మనమొక్కరమే కాదు. ఈ అధ్యాయంలో కనీసము మూడు నియమములు ఇవ్వబడియున్నవి.

1 *అర్థంచేసికొనడం అత్యావశ్యకమైన అంశమై యున్నది.* ఈ అధ్యాయంలో గల పౌలు బోధలనుండి ఉత్పన్నమయ్యే ఒక నియమమేమనగా బహిరంగ సభల్లో ప్రకటింపబడు సువార్త సులభంగా అర్థమయ్యేట్లు ఉండవలెను. సభలో ఒకరు మాటలాడుచున్నది అర్థము కానప్పుడు (ఉదాహరణకు ప్రసంగికుడు అర్థ వివరణ చేయబడకుండానే ఒకడు విదేశీ భాషలో మాటలాడుచున్నట్లయితే), అతడు మాటలాడకుండా మౌనంగా ఉండుటయే ఉత్తమమని పౌలు చెప్పుచున్నాడు. అర్థముకానిది ఏదైనను, శ్రోతలకు ప్రయోజనమును చేకూర్చదు. గనుక ఆరాధనను నడిపించువారు చెప్పుచుండు మాటలు అందరికీ స్పష్టంగా వినబడుచున్నాయనియు సభా కార్యక్రమమేమిటో ఏం జరుగుబోతున్నదో చేరివచ్చినవారికి తెలియజేయ బడినదనియు సంఘ నాయకులు సమావేశమును ఆరంభించుటకు ముందుగానే నిశ్చయపర్చుకొనవలెనని ఈ నియమము కోరుచున్నది. సరికదా, బోధించువారు మరియు ఉపదేశించువారు కూడ సభకు చేరివచ్చిన వారందరికీ వినబడునట్లు తగినంత బిగ్గరగాను చాలినంత స్పష్టంగాను మాటలాడవలెను. వినువారి భావోద్రేకములను పురికొల్పవలెననునది ఆరాధనలో గల ఒక ఉద్దేశమై యున్నప్పటికిని, కేవలము అదొక్కటె ఒక ప్రధాన కారణమై

యుండకూడదను భావము పౌలు బోధలో దాగియున్నది. దేవుని వాక్యమును అధ్యయనము చేయుటకును ప్రభువును స్తుతించుటకును మనము కూడుకొనినప్పుడు మన మనస్సు - గ్రహింపు - కూడ నిమగ్నమై చురుకుగా పనిచేయుచుండవలెను.

2. *స్త్రీలు మౌనంగా ఉండవలెను.* సభలో నాయకులు పురుషులై యుండవలెను, స్త్రీలు కాదని పౌలు నేర్పించాడు.[4] స్త్రీలు "మౌనంగా ఉండవలెను" అను నియమము (14:34, 35) ఈ సందర్భంలో సంఘములకు ("సభలకు") వర్తించును.[5] స్త్రీలు ఇతర సందర్భాల్లో - ఉదాహరణకు వారు చిన్న పిల్లలకు లేదా స్త్రీలకు బైబిల్ తరగతులు నిర్వహించునప్పుడు - మాటలాడుటను ఇది నిషేధించుటలేదు.

కొన్ని సందర్భాల్లో ప్రవక్త మరియు భాషల్లో మాటలాడువాడు మాటలాడుట నిషేధింపబడిన విధముగానే స్త్రీలు మాటలాడుటను ఈ వాక్యభాగము నిషేధించుచున్నది (14:28, 30). ఒక స్త్రీ పురుషులపై పెత్తనం చెలాయించుచూ, సభను నడిపించుచున్నటువంటి విధంగా మాట లాడకూడదు.

3. సభ "మర్యాదగాను క్రమముగాను" జరిపింపబడవలెను. కొరింథీ సహోదరులు పాటించవలెనని పౌలు ఆశించిన ప్రాథమిక నియమమేమనగా, సమస్తమును "మర్యాదగాను క్రమముగాను" (14:40; "సభ్యతతోను సక్రమముగాను"; KJV) జరిపింపబడవలెను.

"మర్యాదగాను క్రమముగాను" అనగా అర్థమేమిటి? క్రమమైన సమావేశమునకు వ్యతిరేకమైనది గందరగోళమే ఔతుంది - బయటివాళ్లు ఈ పరిస్థితిని చూచి సభలో పాల్గొనుచున్నవారంతా మతి భ్రమించిన ఉన్మాదులైయున్నట్లున్నారే అని అనుకొను పరిస్థితి వలె ఉండును! (14:23). కొరింథులో "మర్యాదగాను క్రమముగాను" అనంటే ఒకరు మాట లాడుచుండగా రెండవ వ్యక్తి మధ్యలో మాటలాడకూడదు మరియు ఎవరైనా ఒకరు అర్థ వివరణ చెప్పితే తప్ప భాషల్లో మాటలాడకూడదని అర్థము. ఈ లెక్కచొప్పున మన పరిస్థితుల గూర్చి చూచుకొన్నట్లయితే, మర్యాదగాను క్రమముగాను జరుగుచున్న సభ అనంటే మన ఆరాధనలు ఎటువంటి గందరగోళము లేకుండా సభ్యతతో జరిపించబడవలెనని అర్థము. మన ఆరాధన కూడికలను సందర్శించుచుండు క్రైస్తవులైనా క్రైస్తవేతరులైనా సానుకూలంగా ప్రభావితమగునట్లు అవి అర్థమయ్యేవిగాను క్షేమాభివృద్ధిని కలుగజేయునవిగాను నిర్వహింపబడవలెను.

ఏదిఏమైనా, ఆరాధన కూడిక మర్యాదగాను క్రమముగాను జరిపింపబడుచున్నదని ఒక సంస్కృతిలో పరిగణింపబడునది మరొక సంస్కృతిలో అదే విధంగా పరిగణింపబడకపోవచ్చునని మనము గుర్తించాల్సిన అవసరమున్నది. కొన్ని సంఘాల సభ్యులు. బోధకుడు ప్రసంగించుచుండగా "ఆమేన్!" అనంటూ ఆ బోధకున్ని ప్రోత్సాహిస్తారు. అయితే ఈ అలవాటు లేని సంఘ సభ్యులు లేదా సంఘాలు దీనిని క్రమరాహిత్యముగా ఎంచవచ్చును. ఏదిఏమైనా, ఇటువంటి అభ్యాసము అలవాటైయున్న సంఘాలకు అది క్రమరాహిత్యమైనదిగా లేదా గందరగోళము సృష్టించుచున్నదిగా అగుపించదు. కాబట్టి, మనది కాని మరొక సంస్కృతిలో ఏది మర్యాదగాను క్రమముగాను జరుగుచున్నదను విషయమై మన తుది అభిప్రాయములను వెలిబుచ్చునప్పుడు మనము జాగ్రత్తపరులమై యుండవలెను.

అదే సమయంలో, ఎద్దైన ఒక సంఘము, అ సంఘ సమాజ సంస్కృతి ప్రకారము ఏది సరైనదిగాను, ఏది మర్యాదపూర్వకముగాను, ఏది క్రమముగాను జరిపింపబడుచున్నదో

యని ధ్రువపర్చుకొనవలసిన అవసరత ప్రతి చోటనున్న ప్రతి సంఘానికి ఉన్నది ఎందుకని? ఎందుకనగా – మొదటిగా, మన ఆరాధనలు సరైనవిగాను, మర్యాదపూర్వకమైనవిగాను, మరియు క్రమమైనవిగాను ఉండవలెనని దేవుడు కోరుచున్నాడు. క్రమమైన ఆరాధన దేవుని స్వభావమునకు అనుగుణ్యమైనది, ఎందచేతనంటే దేవుడు "సమాధానమునకే కర్త గాని అల్లరికి కర్త కాడు" (14:33). రెండవదిగా, క్రమమైన సభలు సమావేశమగు పరిశుద్ధులను బలముగా కట్టుచు సందర్శకులను సానుకూలంగా ప్రభావితము చేయును. ఈ అధ్యాయంలో పౌలు చేయుచున్న వ్యాఖ్యానము ప్రకారము, మన సందర్శకులు ఏమంటూన్నారో ఏమనుకుంటున్నారోయను విషయమై మనము చింతించుచున్నవారమై యుండవలెను!

**ముగింపు**

మన సభా సమావేశముల ద్వారా మనము దేవుని ఎలా సంతోషపర్చగలము? మనము తప్పనిసరిగా కూడుకొనవలెను – అనగా, ఆరాధనకు ప్రతి క్రైస్తవుడు హాజరు కావలిసినదే యని దీని అర్థమై యున్నది. మన సమావేశముల ద్వారా మనము లేఖనముల సంకల్పములను: దేవుని ఆరాధించుట మరియు/లేదా పరిశుద్ధులకు క్షేమాభివృద్ధి కలుగజేయుట మరియు/లేదా అవిశ్వాసులకు సువార్త బోధించుట మొదలైనవి సాధించవలసినవారమై యున్నాము. ఈ సభల్లో మనము దేవుడు కోరుచున్న నియమములను తప్పక అనుసరించుచు, బహిరంగముగా ప్రకటింపబడు బోధలు గ్రహింపనగుచున్నవనియు. సభలను నిర్వహించుచున్నవారు వాటిని "మర్యాదగాను క్రమముగాను" జరిపించుటకును సమస్తము సరైన తీరులో చేయబడుటకును అనుమతించుచున్నవనియు ధ్రువపర్చుకొనవలెను.

---

సూచనలు

[1]"ఆరాధన సమయంలో ప్రవచన పరమును ప్రయోగాత్మకముగా ఆభ్యసించుట మంచిది ఎందుకనగా మాటలాడువానికి మాత్రమేగాక అది సంఘమునకు సహితము ప్రయోజనకరమైనదై యుండును" (James A. Davis, "1-2 Corinthians," in *Evangelical Commentary on the Bible,* ed. Walter A. Elwell [Grand Rapids, Mich.: Baker Book House, 1989], 979). [2] గ్రీకు పదం (*ekklēsia*). (W. E. Vine, Merill F. Unger, and William White, Jr., "Assembly," in *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* [Nashville: Thomas Nelson Publishers, 1985], 42.) [3]అవిశ్వాసులు లేక సంఘమునకు వెలుపటివారు సమావేశాల్లో ఉన్నారని పేర్కొనబడి యున్నారు. గనుక "సభ యొక్క ప్రేషితోద్యమ ఉద్దేశము స్పష్టముగా అగుపించుచున్నది" అని Holladay చెప్పాడు (Holladay, 184). [4]ఇది ఈ వాక్యభాగము చేయుచున్న మామూలు బోధయని అగుపించుచున్న దానిని విద్వాంసులు తరుచుగా తృణీకరించారు. సభను భంగపరచు లేదా సభకు ఆంతరాయము కలిగించు రీతిలో ప్రశ్నలడుగుటకు మాటలాడు స్త్రీలకు మాత్రమే ఈ నిషేధము వర్తించుచున్నదని కొందరు సలహా ఇచ్చుచున్నారు; లేదా ఇది కేవలము భార్యలకు, లేక బహుశ ప్రవక్తల భార్యలకు మాత్రమే వర్తింపజేయబడి యుండవచ్చును; లేదా సభలు అస్తవ్యస్తమగునట్లు చేయుచు మాటలాడిన ప్రవక్త్రీలకు మాత్రమే వర్తించియుండవచ్చును (Holladay, 190); లేదా అది మినహాయింపులతో ఆందరికీ అన్వయింపజేయబడిన నియమమై యుండవచ్చును (J. W. McGarvey and Philip Y. Pendleton, *Thessalonians, Corinthians, Galatians and Romans* [Cincinnati, Ohio: Standard Publishing Foundation, n.d.], 143). ఏదిఏమైనా, ఇక్కడ మనము అధ్యయనము చేయుచున్న పౌలు బోధలు 1 తిమోతి 2:11, 12తోను – ఇతర కారణములతోను – కలిగియున్న పొంతననుబట్టి ఈ నిర్బంధము ఈనాటి సంఘమునకును వర్తించుచున్నదని మనము అంగీకరించవలెను. [5]ఈ విషయంలో వ్యాఖ్యానకర్తలు సర్వసాధారణంగా ఏకీభవిస్తారు.